## క్లుప్తంగా

### నేడు కంటి వైద్యశిబిరం

నిజామాబాద్‌నాగారం : నగరంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం హైదరాబాద్ గ్లోబల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగత్‌రెడ్డి, దయాకర్‌రావు సోమవారం తెలిపారు. ఈహెచ్‌ఎస్, ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9440354683, 9396437571 నెంబర్లను సంప్రదించలన్నారు.

### 15న పెన్షనర్ల సమస్యలపై సెమినార్

నిజామాబాద్ నాగారం : పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సెమినార్‌ను ఈనెల 15న నగరంలోని నాందేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కె.రామ్మోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమినార్‌కు ముఖ్య అతిథిగా తాప్రా రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.జనార్ధన్‌రెడ్డి, శాస్త్రుల దత్తాత్రి, ఇతర నాయకులు పాల్గొంటారన్నారు.

### శివాలయం నిర్మాణానికి సాయం



ఇందల్వాయి : తిర్మన్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి రూ. 50 వేల ఆర్థికసాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. రూరల్ నియోజకవర్గంలో పేదలకు, ఆలయాలకు ఆర్థికసాయం చేస్తానన్నారు.

### ధర్మ రక్షణ..అందరి బాధ్యత



నిజామాబాద్ సిటీ : ధర్మ రక్షణ సామాజిక బాధ్యతగా స్వీకరించి దైవ చింతనకు కృషి చేయాలని బడా రాంమందిర్ పీఠాధిపతి రామచంద్ర మహారాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం వినాయక్‌నగర్ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం పట్టణ కార్యాలయాన్ని ప్రారంభించారు. చిన్న పిల్లలకు చిన్న తనం నుండే ధార్మిక చింతన కలిగించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కంజర్ల భూపతి రావు, అధ్యక్షుడు కిరణ్ కుమార్ దేశ్‌ముఖ్, కార్యదర్శి రొట్టె సురేష్ కోశాధికారి పుల్కల్ రమేష్, జనగామ చంద్రశేఖర శర్మ, లక్ష్మీ నారాయణ భరద్వాజ్, సౌమ్య, ఉదయ్ బోధన్‌కర్ పాల్గొన్నారు.

### ఉద్యమంతోనే సమస్యల పరిష్కారం

ఖలీల్‌వాడి : ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమాల, పోరాటాలతోనే సాధ్యంఅవుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి పదేళ్లుగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎన్నికలకు వెళ్లి అధికారం కోసం పాకులాడుతున్నారన్నారు. కొత్తగూడెం ప్రజా గర్జన బహిరంగ స్ఫూర్తితో సమస్యలతో సతమతమవుతున్న ప్రతి ఒక్కరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు వై ఓమయ్య, నాయకులు నల్లగంగాధర్, కిష్టయ్య,శంకర్, సాయిలు రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

### నేడు మహిళా సంక్షేమ దినోత్సవం

సుభాష్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నియోజకవర్గ స్థాయిలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ నియోజకవర్గానికి సంబంధించి వేల్పూర్ మండలంలోని లక్కోరాలో ఉన్న ఏఎస్‌జీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు.

### రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం ఆగదు

తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణలోని 12 వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం ఆపేది లేదని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు పేర్కొన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా సోమవారం తెయూ క్యాంపస్ కళాశాల వద్ద కాంట్రాక్టు అధ్యాపకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధుల మద్దతుతో సీఎం కేసీఆర్‌ను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరనున్నట్లు తెలిపారు.

**జీపీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ**

సిరికొండ : మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట రాజన్న, ఇన్‌చార్జి సర్పంచ్ మల్లేష్, ఎంపీటీసీ రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు రాజేందర్, దేవిదాస్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

- వికలాంగులకు అండగా సీఎం కేసీఆర్
- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- డిచ్‌పల్లిలో 2కే రన్ విజయవంతం



రన్‌లో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి, బెటాలియన్ కమాండెంట్ సత్యశ్రీనివాస రావు



డిచ్‌పల్లిలో 2కే రన్‌లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్) : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తున్నారని టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని నాగ్‌పూర్ గేట్ నుంచి కేఎస్‌ఆర్ గార్డెన్స్ వరకు నిర్వహించిన 2కే రన్ ను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు కమాండెంట్ సత్యశ్రీనివాసరావు, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, ఆర్డీవో రవి, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జ గన్, మండల అధికారులు, యువకులు, విద్యార్థు లు ఈ 2 కే రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్గమధ్యలో బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పండుగలా జరుపుకుంటున్నామన్నారు. రూ. వెయ్యి పింఛను అదనంగా పెంచడం ద్వారా సీఎం కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. రూరల్ నియోజకవర్గంలో 5వేల మందికి పైగా వికలాంగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి సీఐ కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో గోపిబాబు, ఎస్సై గణేష్, వివిధ మండలాలకు చెందిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్‌ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ హయాంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇందల్వాయి మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులతో పాటు వివిధ గ్రామాల కులసంఘాలకు 62.75 లక్షల ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్ కాపీలను సోమవారం ఆయన అందజేశారు. ఎల్లరెడ్డిపల్లె గ్రామంలో మొటాడి రెడ్డి సంఘానికి 5లక్షలు, గోసంగి సంఘానికి 5లక్షలు,ఓఆర్సీ వర్క్‌కి 6.25 లక్షలు, మేఘ్యానాయక్ తండాలో మహిళ భవనానికి 2.50 లక్షలు, ఇందల్వాయి పెద్ద చెరువు మరమత్తుకి 5లక్షలు,సామ్యానాయక్ తండాలో కమ్యూనిటీ హాలుకి 5లక్షలు, గుడి తండాలో సేవలాల్ ఆలయ ప్రహరీకి 2లక్షలు, సర్దార్ హౌస్‌కి 3లక్షలు, చంద్రాయన్‌పల్లి రామాలయ ప్రహరీకి 3లక్షలు,కమ్యూనిటీ హాలుకి 5లక్షలు, నల్లవెల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయానికి 3 లక్షలు, స్వాగత తోరణానికి 3లక్షల ప్రొసీడింగ్‌లను ఆర్టీసీ చైర్మన్ అందజేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు ఉన్నారు.

**ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి..**

ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ని ఆయన శనివారం పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. బస్టాండ్ మరమ్మతుల విషయమై ఆర్‌ఎంతో మాట్లాడి 20 లక్షల నిధులు మంజూరు చేస్తామని అన్నారు.

## నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి



ధర్పల్లి : రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలతో పాటు ఎరువులను సకాలంలో సబ్సిడీపై ప్రభుత్వమే అందజేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏఐకేఎంఎస్) నాయకులు తహసీల్దార్ గంగాసాగర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభమైన ఇప్పటికీ రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. రైతాంగానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను 70 శాతం సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి, మండల అధ్యక్షుడు కుమ్మరి ఉశన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తెరుచుకున్న బడులు



గుండారంలో పాఠశాలకు హాజరైన విద్యార్థులు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలంలో వేసవి సెలవుల అనంతరం సోమవారం ప్రభుత్వ పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. మండలంలోని గుండారం, మల్లారం, పాల్దా, తిర్మన్‌పల్లి, ఖానాపూర్, కాలూర్, సారంగపూర్, గూపన్‌పల్లి, ముబారక్‌నగర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దాదాపు 50 రోజుల సెలవుల అనంతరం విద్యార్థులు కలుసుకుని సంతోషంతో గడిపారు. ఈ సందర్భంగా బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని పలు గ్రామాలలోని పాఠశాల ఉపాధ్యాయులు ఇదివరకే గ్రామంలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆన్‌లైన్ క్విజ్‌కు దరఖాస్తు చేసుకోండి

నిజామాబాద్‌అర్బన్ : ఈనెల18 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ పిలుపునిచ్చారు. సోమవారంత మానక్‌భండర్‌లోని కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలోని విద్యార్థులను కలిసి రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కు సంబంధించి వివరాలను తెలియజేశారు. వివరాలకు 7661899899కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ నాయకులు రమేష్ చంద్ర సందీప్ రెడ్డి, సాగర్, కళాశాల విద్యార్థులు నితిన్, దీక్షిత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి



మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

ఖలీల్‌వాడి : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్‌హందాన్, పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణులు అన్నారు. నగరంలో సోమవారం 30వ డివిజన్‌లో నాగారం నుంచి హాత్‌సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఇంటింటింటికి తిరుగుతు కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులు , బీఆర్‌ఎస్, బీజేపీలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో వీరు మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 ఏళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు సామాన్య ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తే రూ.500కు సిలిండర్, నిరుద్యోగ యువకులు ఉద్యోగవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా బెజుగం నర్సింలు



నిజామాబాద్ నాగారం : తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా బెజుగం నర్సింలు నియమితులయ్యారు. హైదరాబాద్ లో జరిగిన ఐక్య వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ నర్సింలును జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా నర్సింలు చెప్పారు. జిల్లాకు చెందిన ఐక్యవేదిక నాయకులు సిలివేరి గణేష్,సిలివేరి శంకర్,అందె నరేందర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నర్సింలును చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల జిల్లా పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి చింతల గంగాదాస్,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

## సర్వర్‌డౌన్‌తో ఆందోళన

సిరికొండ : కులవృత్తుల వారికి రూ. లక్ష ఆర్థిక సాయం పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారులు మీసేవ కేంద్రాలకు, ఇంటర్‌నెట్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఆన్‌లైన్‌లో సర్వర్ బిజీగా ఉండటంతో దరఖాస్తులు ఆన్‌లైన్ చే యడం నిలిచిపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం ఈ నెల 20 వరకు అవకాశం ఇచ్చింది. వేలాది మంది దరఖాస్తు చేస్తుండటంతో ఆన్‌లైన్ సర్వర్ డౌన్ అవుతోందని మీ సేవ నిర్వాహకులు చెబుతున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు..



సిరికొండ : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను సర్పంచ్ యెన్నం రాజారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్‌ఎం సీతాదేవి, ఉపాధ్యాయులు గంగాధర్, సతీష్‌కుమార్, సునీత, యూసుఫ్‌ఖాన్, మోతీలాల్, అన్నపూర్ణ, పూర్వ విద్యార్థులు రాజ్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగుల వితరణ



సిరికొండ : మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన నిమ్మల భూమేష్ తనయుడు నిమ్మల సునీల్(ఎన్‌ఆర్‌ఐ) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేశారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సునీల్ అందచేసిన బ్యాగులను విద్యార్థులకు సర్పంచ్ దేవాగౌడ్, ఎంపీటీసీ గంగారాం పంపిణీ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో దాత తండ్రి భూమేష్, హెచ్‌ఎం రవీందర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మార్క్స్, మచ్చర్ల గంగాధర్, ఎస్‌ఎంసీ చైర్మన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు పరామర్శ

సిరికొండ : మండలంలోని వివిధ గ్రామాల్లో పలువురు బాధితులను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. చింతల్ తాండాలో శివాజీనాయక్‌ను, తూంపల్లిలో జింక బాలకృష్ణయ్యను, అవుసుల లక్ష్మణ్‌ను, పెద్దవాల్గోట్, న్యావనంది, రావుట్ల గ్రామాల్లో పలువురు చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, మల్లేష్, గౌస్, నర్సారెడ్డి, భూషణ్, సురేష్, రమేష్, నర్సింగ్, చందర్, సంతోష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి



సుభాష్‌నగర్ : నందిపేట్ మండలంలోని చింరాజ్‌పల్లి సర్పంచి తోట గణేష్, రియల్టర్లు సదానంద్, తోట రాజుతో కలిసి పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కబ్జా చేశారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో 40 మంది నిరుపేదలైన తమకు 40/7/1 సర్వేనెంబర్‌లో 121 గజాల స్థలంతో ప్లాట్లు అందజేశారని తెలిపారు. అందులో చాలామంది ఇండ్లు నిర్మించుకున్నారని, తమకు డబ్బుల్లేక కట్టుకోలేదన్నారు. అయితే ఈ భూమిని తాను కొన్నానని పేర్కొంటూ సర్పంచి గణేష్ ఆ ప్లాట్లు కబ్జా చేసి భవనాలు నిర్మిస్తున్నారన్నారు. ఈవిషయమై తహసీల్దార్‌కు విన్నవించగా, పట్టాలకు సంబంధించి రికార్డులు లేవని, అసలు పట్టాలే ఇవ్వలేదని బుకాయిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. బాధితులు అల్లె లత, మిట్టపల్లి పోసాని, కల్లెడ సరిత, వడ్డె భూదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్..

### ప్రమాదకరంగా డ్రెయినేజీ..



సైడ్‌వాల్ లేకపోవడంతో ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ

నగరంలోని దేవిటాకీస్ మార్గంలో మూల మలుపు వద్ద సైడ్‌వాల్స్ ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనాలు మలుపు తిరిగే సమయంలో డ్రెయినేజీలో పడిపోయే అవకాశం ఉందని వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. డ్రెయినేజీ టరింగ్‌లో సైడ్‌వాల్స్ ఏర్పాటు చేయాలని వాహనదారు లు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ఇనాయత్ కరీం, మున్సిపల్ ఏఈ

ఫోన్ నంబర్ : 78159 57053

## మధ్యాహ్న భోజనం భేష్..

- రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ కె రవికాంత్‌రావు



బోర్గాం జెడ్పీ స్కూల్‌లో భోజనం చేస్తున్న రవికాంత్‌రావు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ కె రవికాంత్‌రావు సూచించారు. సోమవారం నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మోపాల్ కేజీబీవీని సీఎంవో పి శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టీచర్లు, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. బోర్గాం(పి) పాఠశాలలో మధ్యాహ్నభోజనం చేశారు. ఆయన వెంట హెచ్‌ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేసవి సెలవుల అనంతరం మండలవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు సోమవారం నుంచి తెరుచుకున్నాయి.

**మనఊరు–మనబడి పనుల పరిశీలన**

ఇందల్వాయి: ఇందల్వాయి మండలం మల్లాపూర్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరీశలకులు కే.రవికాంత్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ సీఎమ్‌వో శ్రీనివాసరావుసోమవారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న మనఊరు–మనబడి పనులను తనిఖీ చేశారు.

## నేటినుంచి ఇందూరు విజయ యాత్ర

నిజామాబాద్ సిటీ : నేటి నుంచి ఈ నెల 17 వరకు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఇందూరు విజయ యాత్ర కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ తెలిపింది. నగరంలోని ఆర్యవైశ్య సంఘం (పట్టణ) సౌజన్యంతో జరుగనున్న కార్యక్రమాలు వివరాలు ఈ విధంగా జరుగనున్నాయి. నేడు(మంగళవారం) విజయేంద్ర సరస్వతి స్వామిజీ నగరానికి చేరుకుని సాయంత్రం 6 గంటలకు బడాబజార్ చౌరస్తా నుంచి బ్రహ్మపురి వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు.

## శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

నిజామాబాద్‌అర్బన్ : ఉమ్మడి జిల్లా న్యాయశాస్త్ర పట్టభద్రుల నుంచి న్యాయపరిపాలనలో ఉచిత శిక్షణపొందుటకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాలకు చెందిన ఉమ్మడి జిల్లా అభ్యర్థులు బార్ కౌన్సిల్‌లో రిజిష్టర్ అయి ఉండాలని అభ్యర్థి ఏడాది ఆదాయం రూ.2 లక్షలకు మించరాదన్నారు. శిక్షణ కాలంలో నెలకు రూ.1000 చొప్పున స్టైఫండ్ ఇస్తామని ఆసక్తి గల వారు ఈనెల 13 నుంచి 30 వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవలన్నారు.

## పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్ : నగరంలో కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో సమస్యలు పరిష్కరించకుండానే తరగతులు చెప్పడం ఏమిటని పీడీఎస్‌యూ నాయకులు జన్నారపు రాజేశ్వర్, ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు వరద బట్టు వేణు రాజ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం నగరంలో కోటగల్లి బాలికల హైస్కూల్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం విద్యార్థులను ఇళ్లకు పంపించేశారు. పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, రేకులు విరిగిపోయాయని విద్యార్థులకు గాయాలతే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 61,450 | వెండి (కిలో) | 76,200 |
| 22 క్యారెట్స్ | 56,656 | - నిజామాబాద్ బిజినెస్ | |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 28 | 50 | క్యాప్సికం | 60 | 80 |
| బెండకాయ | 25 | 40 | గాజరుగడ్డ | 35 | 50 |
| బీరకాయ | 30 | 50 | పచ్చిమిర్చి | 50 | 60 |
| దొండకాయ | 20 | 40 | దోసకాయ | 15 | 30 |
| బీర్నీసుకాయ | 100 | 120 | ఆలుగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 60 | గోబిగడ్డ | 15 | 40 |
| వంకాయ | 20 | 40 | గోబిపువ్వు | 40 | 60 |
| పాలకూర | 30 | 50 | బీట్‌రూట్ | 30 | 50 |
| మెంతికూర | 50 | 70 | గోరు చిక్కుడు | 40 | 60 |
| కొత్తిమీర | 50 | 70 | చిక్కుడుకాయ | 50 | 70 |
| పుదీనా | 60 | 80 | | | - ఇందూరు |

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సడ్ | 240 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 280 | మటన్ | 800 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | కౌశిక్‌వర్మ- 10.50; పరేషాన్-4.30; విమానం-1.30, 7.30; ఇంటింటి రామాయణం -10.30 |
| స్క్రీన్-2 | టక్కర్ -10.50 ,7.30; మేమ్ ఫేమస్ - 01.35; విమానం -4.30; అన్‌స్టాపబుల్ -10.20 |
| స్క్రీన్-3 | ట్రాన్స్‌ఫార్మర్స్ -11.00,4.40, 7.30,10.30,10.40; యూనివర్సిటీ -1.30 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | విమానం -11.10,4.50,10.35; జర హట్‌కే జర బచ్‌కే(హిందీ) -1.55; టక్కర్ -7.35 |
| స్క్రీన్-2 | టక్కర్ -10.15; 3డీ-ట్రాన్స్‌ఫార్మర్స్(ఇంగ్లీష్) - 1.15, 4.10, 7.05, 10.00 |
| స్క్రీన్-3 | అన్‌స్టాపబుల్ -11.10 7.45; పరేషాన్ -1.45; స్పైడర్‌మాన్- (ఇంగ్లీష్) -4.40; మేమ్ ఫేమస్ -10.20 |
| స్క్రీన్-4 | కౌశిక్‌వర్మ -11.05; ఇంటింటి రామాయణం -4.20,7.15; జర హట్‌కే జర బచ్‌కే(హిందీ) -10.10 |
| దేవి | బిచ్చగాడు2 |
| నటరాజ్ | ట్రాన్స్‌ఫార్మర్స్ |
| లలితామహల్ | టక్కర్ |
| విజయ్ | అన్‌స్టాపబుల్ |